ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 29.11.2024 సమయం. 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఒడిశాకు ఎంతో ప్రాధాన్యత ఇస్తోందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు.

2. దేశ వ్యాప్తంగా 5 వేల 600 కు పైగా న్యాయమూర్తుల పోస్టులు ఖాళీగా ఉన్నాయని కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ ఈరోజు లోక్‌సభలో తెలిపారు.

3. 2027 మార్చి నాటికి దేశ వ్యాప్తంగా 25 వేల జన్ ఔషధి కేంద్రాలను ప్రారంభించాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్ణయించింది.

4. ఫిజీ ఉప ప్రధానమంత్రి మనోవా కమికామికా ఈరోజు ఢిల్లీలో విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్‌తో సమావేశమయ్యారు.

PM-ఒడిషా

ప్రధానమంత్రి నరేంద్రమోదీ మూడు రోజుల ఒడిశా పర్యటనకు ఈ సాయంత్రం భువనేశ్వర్ చేరుకున్నారు. బిజు పట్నాయక్ అంతర్జాతీయ విమానాశ్రయం సమీపంలో జరిగిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. నేడు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఒడిశాకు ఎంతో ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే తల్లులు, సోదరీమణుల కోసం సుభద్ర యోజన వంటి అనేక పెద్ద కార్యక్రమాలు తీసుకున్నట్లు మోదీ చెప్పారు. ఈ పథకం మహిళా సాధికారతకు గుర్తింపుగా నిలుస్తుందని అన్నారు. ప్రతిపక్షాలకు రాజ్యాంగంపై విశ్వాసం లేద ని ఆయన ఆరోపించారు . ఒడిశాలో తమ పార్టీ అఖండ విజయం సాధించిన

తర్వాత హర్యానా , మహారాష్ట్ర రాష్ట్రాల ఎన్నికల్లో విజయం సాధించడం అంటే తమ ప్రభుత్వ విధానాలు, పథకాల పట్ల ప్రజలకు ఉన్న విశ్వాసానికి రుజువని మోదీ అన్నారు. ఈ సమావేశానికి కేంద్ర మంత్రులు జుయల్ ఓరమ్ , ధర్మేంద్ర ప్రధాన్, అశ్విని బైష్నావ్, పలువురు పార్టీ సీనియర్ నేతలు హాజరయ్యారు. విమానాశ్రయం నుంచి రాజ్‌భవన్ వరకు ప్రధాన మంత్రి రోడ్‌షో కూడా నిర్వహించారు. భువనేశ్వర్‌లోని బిజెపి ప్రధాన కార్యాలయంలో జరిగే పార్టీ సమావేశంలో పాల్గొనడంతోపాటు, రేపు, ఆ మరుసటి రోజు పోలీస్ డైరెక్టర్ జనరళ్లు, ఇన్‌స్పెక్టర్ జనరల్స్ సమావేశంలో పాల్గొంటారు.

NSD

**LS జడ్జి ఖాళీ**

దేశ వ్యాప్తంగా 5 వేల 600 కు పైగా న్యాయమూర్తుల పోస్టులు ఖాళీగా ఉన్నాయని ప్రభుత్వం తెలిపింది. సుప్రీంకోర్టులో రెండు, హైకోర్టుల్లో 364, జిల్లా, సబార్డినేట్ కోర్టుల్లో ఐదు వేలకు పైగా పోస్టులు ఖాళీగా ఉన్నాయని కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్‌వాల్ ఈరోజు లోక్‌సభలో లిఖితపూర్వకంగా తెలిపారు. అలహాబాద్ హైకోర్టు కు 160 న్యాయమూర్తుల పోస్టులు మంజూరు అయ్యాయని అన్నారు. వాటిలో దాదాపు సగం అంటే 79 న్యాయమూర్తుల పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. గత ఐదేళ్లలో దేశంలోని వివిధ హైకోర్టుల్లో దాదాపు 500 మంది న్యాయమూర్తులు నియమితులయ్యారని వివరించారు. ప్రస్తుతం ఉన్న ఖాళీలను త్వరితగతిన భర్తీ చేసేందుకు అన్ని విధాలా కృషి చేస్తున్నామని న్యాయశాఖ మంత్రి తెలిపారు. పదవీ విరమణ లేదా న్యాయమూర్తుల పదోన్నతి కారణంగా హైకోర్టులలో న్యాయమూర్తుల ఖాళీలు ఏర్పడుతూనే ఉంటాయ న్నారు. సుప్రీంకోర్టులో ఐదేళ్లకు పైగా 19 వేల 500కు పైగా కేసులు పెండింగ్‌లో ఉన్నాయని మరో ప్రశ్నకు సమాధానంగా మేఘ్వాల్ చెప్పారు. వివిధ హైకోర్టుల్లో 27 లక్షలకు పైగా కేసులు ఐదేళ్లకు పైగా పెండింగ్‌లో ఉన్నాయ ని వెల్లడించారు.

NSD

బీహార్ సీతారామన్

కిసాన్ క్రెడిట్ కార్డ్ (కెసిసి) పథకాన్ని చేపల పెంపకం , పశుసంవర్ధకం, తదితర రంగాలకు విస్తరించడం జరిగిందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చెప్పారు. దర్భంగాలో ఈరోజు జరిగిన రుణ పంపిణి కార్యక్రమంలో సీతారామన్ ప్రసంగిస్తూ... మహిళా సాధికారతపై ప్రభుత్వం దృష్టి పెట్టిందని , ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మార్గదర్శకత్వంలో కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌ను మహిళా కేంద్ర బడ్జెట్‌గా మార్చామని అన్నారు. రెండేళ్లలో ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ రాణించేందుకు ఇది దోహదపడుతుంద న్నారు. డ్రోన్ దీదీ ప్రాజెక్ట్ లు, వాటి శిక్షణ, నైపుణ్యాల పెంపుదల వంటి కొన్ని కొత్త రంగాలలో స్వయం సహాయ సంఘాలకు సాధికారత కల్పించేందుకు నాబార్డ్ , ఇతర బ్యాంకులు కృషి చేస్తున్నాయని అన్నారు.
అంతకుముందు, మంత్రి క్రెడిట్ ఔట్రీచ్ ప్రోగ్రామ్‌లో భాగంగా సుమారు 1388 కోట్ల రూపాయల విలువైన వివిధ పథకాలకు చెందిన 49000 మందికి పైగా లబ్ధిదారులకు రుణాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్ , ఉప ముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరి , జెడి(యు) జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ సంజయ్ ఝా , తదితర ప్రముఖులు కూడా హాజరయ్యారు. అంతకుముందు పాట్నాలో ప్రాంతీయ గ్రామీణ బ్యాంకుల ( RRB) సమీక్షా సమావేశానికి ఆర్థిక మంత్రి హాజరయ్యారు. బీహార్ పర్యటన ముగింపు సందర్భంగా సీతారామన్ రేపు మధుబని జిల్లాలోని ఝుంఝుర్‌పూర్‌లో జరిగే కిసాన్ క్రెడిట్ కార్డ్ పంపిణి రెండవ కార్యక్రమానికి హాజరవుతారు.
NSD

LS-జనౌషధి

2027 మార్చి నాటికి దేశ వ్యాప్తంగా ప్రధాన మంత్రి భారతీయ జనౌషది పరియోజన (PMBJP) కింద 25 వేల జన్ ఔషధి కేంద్రాలను ( JAK) ప్రారంభించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. రసాయనాలు, ఎరువుల సహాయ మంత్రి అనుప్రియ పటేల్ ఈరోజు లోక్‌సభలో

లిఖితపూర్వకంగా ఇచ్చిన సమాధానంలో ఈ విషయం తెలిపారు. ఈ ఏడాది మార్చి నెలాఖరు వరకు మొత్తం 14 వేల 131 జన ఔషది కేంద్రాలు JAK లను ప్రారంభించినట్లు పటేల్ తెలిపారు. ప్రస్తుతం, దేశంలో JAKలను తెరవడానికి వివిధ స్థాయిలలో 990 దరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయని చెప్పారు. ఈనాటికి , 206 ఔషధ తయారీదారులు ఔషధాలు , శస్త్రచికిత్సా పరికరాలు, పోషక ఆహారం, ఆయుర్వేద ఉత్పత్తుల సరఫరా కోసం PMBJP అమలు ఏజెన్సీ అయిన భారత ఔషదాల తయారీ వైద్య పరికరాల బ్యూరో తో సంపర్కంలో ఉన్నాయని మంత్రి తెలిపారు.

NSD

**జైశంకర్ - FIJI Dy PM**

ఫిజీ ఉప ప్రధా నమంత్రి మనోవా కమికామికా ఈరోజు ఢిల్లీలో విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్‌తో సమావేశమయ్యారు. భారతదేశంలో సహకార సంఘాలు , ఇతర అభివృద్ధి కార్యక్రమాలను కమికామికా అడిగి తెలుసుకున్నందుకు డాక్టర్ జైశంకర్ సంతోషం వ్యక్తం చేశారు. సేంద్రీయ వ్యవసాయం , సాంకేతికత అప్లికేషన్లు, డిజిటల్ సాధనాల సమర్ధవంతమైన వినియోగం గురించి వారు చర్చించారు. ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను మరింత ముందుకు తీసుకెళ్లేందుకు ఫిజీ ఉప ప్రధాని కమికామికా తెలిపిన మద్దతు ఎంతో విలువైనదని డాక్టర్ జైశంకర్ తెలిపారు.

NSD

**REV. మహా-బస్సు ప్రమాదం**

మహారాష్ట్రలోని గోండియా జిల్లాలోని సడక్ అర్జుని వద్ద ఈరోజు మధ్యాహ్నం జరిగిన ప్రమాదంలో 9 మంది మృతి చెందారు. భండారా నుంచి గోండియాకు వెళ్తున్న రాష్ట్ర రోడ్డు రవాణ సంస్థ బస్సు బింద్రావన్ తోలా గ్రామం సమీపంలో అదుపు తప్పి బోల్తా పడింది. 9 మంది అక్కడికక్కడే మృతి చెందగా , మరో 30 మంది గాయపడ్డా రు. వీరిని గోండియా జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటన పట్ల ఉప ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ సంతాపం వ్యక్తం

చేశారు. గాయపడిన వారిని తక్షణం సహాయం అందించాలని జిల్లా అధికారులను ఆదేశించారు. ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలకు ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే 10 లక్షల రూపాయల ఆర్థిక సహాయం ప్రకటించారు. అలాగే గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించాలని అధికారులకు సూచించారు. ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పో యిన వారి పట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విచారం వ్యక్తం చేశారు . క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు. మృతుల కుటుం బాలకు ప్రధానమంత్రి జాతీయ సహాయ నిధి నుంచి రెండు లక్షల రూపాయలు , క్షతగాత్రులకు 50 వేల రూపాయల చొప్పున ఎక్స్ గ్రేషియా అందజేయనున్నట్లు తెలిపారు.

NSD

**KISHAN REDDY:**

హైదారాబాద్ సమీపంలోని శివారులో ఆధునీకరించిన చర్లపల్లి రైల్వే స్టేషన్ ను త్వరలో ప్రారంభించినున్నట్లు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. 28 కోట్ల రూపాయల వ్యయంతో ఈ నూతన శాటిలైట్ టెర్మినల్ ను అభివృద్ధి చేశారు. ఈ స్టేషన్ లో ఐదు లిఫ్ట్ లు, మరో ఐదు ఎస్కలేటర్లు ఏర్పాటయ్యాయని మంత్రి తెలిపారు. కాచిగూడ, హైదరాబాద్, సికింద్రాబాద్ రైల్వే స్టేషన్లలో రద్దీని తగ్గించేందుకు మొత్తం 19 లేన్లలో 25 జతల రైళ్లు నడుస్తాయని అధికారులు తెలిపారు.

**DESK**

**తుఫాన్**

నైరుతి బంగాళాఖాతంలో ఈరోజు మధ్యాహ్నం 2:30 గంటలకు ఫెంగల్ పేరుతో తుఫాను ఏర్పడింది. అల్పపీడనం రేపు మధ్యాహ్నం మహాబలిపురం , కారైకాల్ మధ్య తీరాన్ని దాటుతుందని ప్రాంతీయ వాతావరణ శాఖ తెలిపింది. లోతట్టు ప్రాంతాల్లో నివసించే వారికి వసతి కల్పించేందుకు మొత్తం 2,229 వరద సహాయక శిబిరాలను ఏర్పాటు చేశారు. రాష్ట్రంలోని తొమ్మిది జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ ప్రకటించారు. ఓడరేవుల వద్ద స్థానిక హెచ్చరిక నంబర్ 3 ఎగురవేశారు. గంటకు 70 నుంచి 80 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం

ఉన్నందున ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని , ఇళ్లలోనే ఉండాలని అధికారులు సూచించారు.

NSD

**GK::MEENU EP-I 29.11.2024**

**REV. PM-ODISHA**

Prime Minister Narendra Modi has embarked on a three-day visit to Odisha. The Prime Minister reached Bhubaneshwar this evening. He addressed a public meeting near the Biju Patnaik International Airport. He said, today the BJP government at the Center is giving much priority to the pride of Odisha and to Odisha. Mr Modi said, as soon as BJP's government was formed in Odisha, many big steps have been taken for the mothers and sisters like Subhadra Yojana. He said, this scheme will become the identity of women empowerment. **He criticised the opposition parties for stall the pace of progress. He said, the opposition parties have no faith in the Constitution. Mr Modi said the victory of BJP in the state elections of Haryana, Maharashtra after the party's resounding victory in Odisha is a reflection of people's faith in the policies and schemes of his government. Union Ministers Jual Oram, Dharmendra Pradhan, Aswini Baishnaw and many other senior party leaders were present at the meeting. The Prime also held a roadshow from the Airport to the Raj Bhavan. The Prime Minister is in Bhubaneswar to attend the Director Generals and Inspector Generals of Police Conference tomorrow and the day after, besides attending a party meeting at the BJP headquarter at Bhubaneswar.**

**<><><> TRIPTI/1820 HRS.**

GK::MEENU EPP 29.11.2024

**LS JUDGE VACANCY**

Government has informed that in judiciary more than 5 thousand 600 post of judges are vacant across the country. In a written reply in the Lok Sabha today, Law Minister Arjun Ram Meghwal said, two posts are vacant in the Supreme Court, 364 in High courts and more than five thousand in district and subordinate courts. Allahabad High Court has 160 sanctioned posts of judges out of which around half, 79 posts of judges are vacant. He also stated that in last five years around 500 judges were appointed in various high courts across the country. Law minister also said that, every effort is made to

fill up the existing vacancies expeditiously. Vacancies of judges in high courts do keep on arising on account of retirement, resignation or elevation of judges. He added that, Appointment of Judges of constitutional courts is a continuous, integrated and collaborative process between executive and judiciary. It requires consultation and approval from various constitutional authorities both at state and central level. In reply to another question Mr. Meghwal said, more than 19 thousand 500 cases are pending in Supreme Court for more than five years. In various high courts, more than 27 lakh cases are pending for more than five years.

<> PARLIAMENT TEAM 1554 HRS

GK::MEENU EPP 29.11.2024

**LS-JANAUSHADHI**

The Government has fixed a target to open 25 thousand Jan Aushadhi Kendra (JAKs) under Pradhan Mantri Bhartiya Janaushadi Pariyojana (PMBJP) across the country by March 2027. In a written reply in the Lok Sabha, the Minister of State for Chemicals and Fertilizers Anupriya Patel today said a total 14 thousand 131 JAKs have been opened till the end of March this year. She said, presently, 990 applications are under process at different levels for opening JAKs in the country. As on date, 206 pharmaceutical manufacturers are associated with the Pharmaceuticals and Medical Devices Bureau of India, the implementation agency of PMBJP for supplies of medicines, surgical equipment, nutraceuticals and ayurvedic products. The Minister also informed that a total of six suppliers have been blacklisted in the last five years due to non-compliance with quality standards.

<><>PARLIAMENT TEAM/ 1556 HRS.

GK::RZ EP-I 29.11.2024

**REV. MAHA-BUS ACCIDENT**

At least 9 people were killed in an accident at Sadak Arjuni in Gondia district, Maharashtra, this afternoon. The State Transport Bus traveling from Bhandara to Gondia, lost control near Bindravan Tola village and overturned. Nine people died on the spot, while around 30 others were injured and taken to Gondia District Hospital. Deputy Chief Minister Devendra Fadnavis has expressed condolences and directed district officials to assist the injured. Chief Minister Eknath Shinde has announced 10 lakh rupees assistance to the families of those killed in the accident. He also instructed the best treatment for the injured.

GAURAV EP-I 29.11.2024

**PM-GONDIA ACCIDENT**

Prime Minister Narendra Modi has expressed distress on the loss of lives in the bus mishap in Gondia, Maharashtra. In a social media post, Mr Modi expressed condolences to those who lost their loved ones. He hoped that the injured will recover soon. The Prime Minister said, the local administration is assisting those affected. He said, an ex-gratia of two lakh rupees from Prime Minister's National Relief Fund will be given to the next of kin of each deceased. The injured will be given 50 thousand rupees.

<><>ANUPAM/1653 HRS

GK::MEENU EP-I 29.11.2024

**CYCLONIC FORMATION**

Cyclonic Storm Fengal (pronounced as FENJAL) has formed over the Southwest Bay of Bengal at around 2:30 in the afternoon today. The Regional Met Department has said that the cyclonic depression will make landfall tomorrow afternoon between Mahabalipuram and Karaikal. A total of 2,229 flood relief camps have been set up to accommodate those living in low-lying areas. An orange alert has been issued for nine districts in the state. Local Cautionary Signal No. 3 has been hoisted at the ports. People have been asked to take necessary precautions and stay indoors as the wind speed is expected to reach 70 to 80 kilometer per hour.

<>Joy/Chennai /MAIL/1626 HRS

GAURAV EP-I 29.11.2024

**JAISHANKAR - FIJI Dy PM**

Deputy Prime Minister of Fiji, Manoa Kamikamica, today met External Affairs Minister Dr. S. Jaishankar in Delhi. Dr. Jaishankar expressed happiness to hear Mr. Kamikamica's positive impressions of cooperatives and other development programs in India. They discussed the potential of organic farming, technology applications, and digital tools. Dr. Jaishankar said he valued Mr. Kamikamica's support for taking the bilateral ties forward.

<><>ANUPAM/1645 HRS

GK::MEENU EP-I 29.11.2024

**BIHAR SITHARAMAN**

Union Finance minister Nirmala Sitharaman today said we have diverssified the Kisan Credit Card (KCC) scheme by expanding it to fisheries, animal husbandry and other sectors. Addressing a Credit Outreach programme at Darbhanga Mrs Sitharaman said our focus is also on women

empowerment so on the guidance of PM Modi the union budget has been shifted to women led budget which was earlier women centric budget. It will help India to excel to the world's third largest economy in couple of years. She said Drone Didi projects, their training and skill upgradation are some new avenues where NABARD and other banks are working to empower SHG. Earlier, the union minister disbursed loan to more than 49000 beneficiaries of various schemes worth around 1388 crore rupees at Credit Outreach Program. Union Minister Chirag Paswan, Deputy Chief Minister Samrat Choudhary, JD(U) national working president Sanjay Jha and other dignitaries also attended the programme.

Earlier in the day the finance minister attended review meeting of regional rural banks( RRB) at Patna. On the concluding day of her visit to Bihar Mrs. Sitharaman will attend the second credit outreach program tomorrow at Jhanjharpur in Madhubani district.

<> Dharmendra Kumar Rai/PATNA/MAIL/1744 HRS.